11వ పాఠం మార్చి 5-11

# మన విశ్వాసమునకు కర్తయు దానిని పరిపూర్ణస్థితికి తెచ్చువాడు యేసు

సబ్బాతు మధ్యాహ్నము మార్చి 5

ఈ వారమునకు చదువ వలసిన వాక్యములు :హెబ్రి 10:35-39; 11; రోమా 1:17; యెహోషువ 2:9-11; హెబ్రి 12:1-3.

**కంఠతవచనం : "ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘమువలె మనలను ఆవరించియున్నందున మనము కూడా ప్రతిభారమును, సుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచి పెట్టి విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. ఆయన తన యెదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానమును నిర్లక్ష్య పెట్టి, సిలువను సహించి, దేవుని సింహాసనము యొక్క కుడి పార్శ్వమున ఆసీనుడైయున్నాడు" (హెబ్రి 12:1,2).**

హెబ్రీ పత్రికలోని 11 మరియు 12 ఎక్కువ ఇష్టపడిన అధ్యాయములు, క్రైస్తవ జీవితము ఒక పరుగు పందెము. చివరి వరకు విశ్వాసముగా ఉన్న వారు బహుమానమును అందుకుంటారు అని వివరించుచున్నది. అది విమోచనమును గూర్చి వివరిస్తూ ఆ పందెములో విశ్వాసులైన ప్రజలు గతించిపోయిన కాలములో శ్రమలు ఎదురైనా వాటిని ధైర్యముతో ఎదుర్కొన్నారు. అయితే వారు పొందవలసిన బహుమానమును ఇంకా పొందలేదు.

గత కాలములో జీవించిన విశ్వాసులైన ప్రజలతోనే కాకుండా, ఆ వృత్తాంతము మనలో పూర్తి కావలసియుంది. యేసు దేవుని కుడి పార్శ్వమున కూర్చొని యుండగా, అనగా పరుగు పందెము యొక్క ముగింపు గీత యొద్ద వేచియుండగా మనము ఆ పందెములో ప్రవేశించి, దాని యొక్క చివరి భాగమును ముగించవలసియున్నాము. ఈ పరుగు పందెములో మనము ఏవిధముగా పరుగెత్తాలి అనే విషయములో ఆయనే మనకు ఉత్తేజమును కలిగించే ప్రేరేపణ అనుగ్రహిస్తాడు. మరియు ఆయనే మనకు కడపటి మార్గదర్శకుడుగా ఉంటాడు. మనము పొందబోయే బహుమానమునకు ఆయనే సాక్షియైయున్నాడు. మరియు మనకన్నా ముందు ఆ పరుగు పందెములో పరుగెత్తి మన కొరకు మార్గమును తెరచినవాడు కూడా ఆయనే (హెబ్రి 6:19, 20; 10:19,20).

దేవుని వాగ్దానాల నెరవేర్పును చూచియుండక పోయినను అవి తప్పనిసరిగా నెరవేరునని దేవునియందుంచిన మన నమ్మకమునే విశ్వాసము అంటారని హెబ్రీ 11

వివరించుచున్నది. ఈ వారం పాఠంలో విశ్వాసమనగా ఏమిటి? దానిని ఏవిధంగా పొందగలమో గత కాల ఉదాహరణతోను ముఖ్యముగా యేసును మాదిరిగా తీసుకొని ఆయన 'మన విశ్వాసమునకు కర్తయు, దానిని పరిపూర్ణ స్థితికి తెచ్చువాడు' కూడా ఆయనే అనే విషయాన్ని అధ్యయనము చేయబోవుచున్నాము (హెబ్రీ 12:2).

– మార్చి 12, సబ్బాతు దినమున ఈ వారం పాఠంను అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం మార్చి 6

## నీతిమంతులు విశ్వాసము ద్వారా జీవింతురు

**హెబ్రి 10:35-39 చదువుడి. ఈ వాక్యాలలో దేవుడు మనకేమి చెప్పుచున్నాడు?**

కడవరి కాలములో జీవించుచున్న దేవుని ప్రజల యొక్క విశేష గుణమే ఓర్పు. అనునది వారి జీవితములో ఓర్పును కనుపర్చకుండా వాగ్దానమును పొందడము వారికి సాధ్యముకాదు (ప్రకటన 13:10; 14:12). విశ్వాసులు ఓర్పు కలిగియుండాలంటే వారు నమ్మిన విశ్వాసమును గట్టిగా చేపట్టవలసియున్నారు "లేక నిశ్చలముగా పట్టుకొనియుండాలి" (హెబ్రీ 10:23; 4:14). అరణ్యములో సంచరించుచు జీవించిన తరము వారికి విశ్వాసము కొదువుగా ఉన్నది కాబట్టి వారు వాగ్దానమును అందుకోలేకపోయారు (హెబ్రీ 3:19). అయితే హెబ్రీ పత్రికలో చూపినట్లు విశ్వాసులు ఆశించుచున్న వాగ్దానములు నెరవేరుట తథ్యమనియు ఎంతో సమయము పట్టదనియు (హెబ్రి 9:28; 20:25, 36-38). మన యింటి గడపముందే నెరవేరనైయున్నవనియు మరియు ఆ వాగ్దానాలను పొందగోరినచో విశ్వాసమును కలిగి జీవించాలని హెచ్చరింపబడుచున్నాము (హెబ్రి 10:39).

విశ్వాసమును గూర్చి వివరించుటకు పౌలు హబక్కూకు 2:2-4లో పేర్కొనబడిన విషయాన్ని ఎంచుకున్నాడు. విశ్వాసులును ద్రోహులైన వారు దండించుచుండగా నీవేల మౌనము వహించియున్నావు దేవా అని హబక్కూకు దేవుని అడుగుచున్నాడు (హబక్కూ1:12-17) ప్రవక్త మరియు ఆయన ప్రజలు బాధలను ఎదుర్కొనుచుండగ దేవుడు స్పందించి శత్రువులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుకున్నారు. అయితే ఆయన వాగ్దానములు నెరవేరుటకు తగిన సమయము నిర్ణయింపబడినదనియు, వారు వేచి యుండవలసిన అవసరమున్నదని దేవుడు జవాబు చెప్పెను (హబక్కూ 2:2-4). హబక్కూకు మరియు ఆయన ప్రజలు మనవలెనే వాగ్దానములకును మరియు వాటి యొక్క నెరవేర్పునకు మధ్య ఉన్న సమయములో జీవించియున్నారు. హెబ్రీ పత్రికలో దేవుని వర్తమానము ప్రకారము "వచ్చుచున్నవాడు ఆలస్యము చేయకవచ్చును" (హెబ్రి 10:37) అని చెప్పబడియున్నది.

ఈ వర్తమానము యేసును గూర్చి మాట్లాడుచున్నది. ఆయన నీతిమంతుడును ఆయన దేహముతో కనిపించే విశ్వాసమైయున్నాడు. ఆయన దేవుని సంతోషపరచుచున్నాడు. ఆయన జీవమును అనుగ్రహించుచున్నాడు (హెబ్రి 10:5-10).

అందుచేత ఆయన ఎందుకు ఆలస్యము చేస్తాడు? ఆయన ఆలస్యము చేయువాడు కాడు. మన నిమిత్తమై మరణించుటకు ఆయన వచ్చాడు. (హెబ్రి 9:15-26) మరియు నిర్ణయించబడిన సమయమున తప్పనిసరిగా మరొకసారి వస్తాడు (హెబ్రి 9:27, 28; 10:25).

దేవుని యొక్క వర్తమానము కొనసాగుతూనే యున్నది. "నా యెదుటనీతిమంతుడైన వాడు విశ్వాసమూలముగా జీవించును" (హెబ్రి 10:38). అదే విషయాన్ని పౌలు రోమా 1:17లోనూ, గలతీ 3:11; రోమా 1:16,17 వివరిస్తూ అంతకంతకూ విశ్వాసము కలుగునట్లు దేవుని నీతి దానియందు బయలుపరచబడుచున్నది. అపొస్తలుడైన పౌలు ప్రకారము పై వాక్యము యొక్క అర్ధమేమిటంటే, తన వాగ్దానముల యెడల దేవుని యొక్క విశ్వాస్యత ముందుగా కనుపర్చబడును. అటు తరువాత విశ్వాసమును కలిగి యుండుట వలన కలిగే ఫలితము కనిపిస్తుంది.

దేవుడు తన వాగ్దానముల యెడల తన విశ్వాసమును చూపిస్తున్నాడు (2 తిమో 2:13). ఆ విధముగానే నీతిమంతుడు దేవుని యొక్క విశ్వాస్యతకు జవాబుగా విశ్వాసములో నిలిచియుంటాడు.

**మన విశ్వాసము దేవుని విశ్వాసము నుండి కలిగినది మరియు దాని మీద ఆధారపడియున్నదని గుర్తించుట ఎందువలన ప్రాముఖ్యమైన విషయము? మన యెడల దేవునికున్న విశ్వాస్యతను నమ్ముట ఏవిధముగా నేర్చుకొనగలము?**

సోమవారం మార్చి 7

## విశ్వాసము ద్వారా అబ్రహాము

విశ్వాసమంటే ఏమిటో హెబ్రీ పత్రిక ఈ విధముగా నిర్వచించుచున్నది "విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజ స్వరూపమును, అదృశ్యమైనవి యన్నవనుటకు రుజువైయున్నది" (హెబ్రి 11:1). అటు తరువాత ఇశ్రాయేలు యొక్క చరిత్ర నుండి విశ్వాసులైన ప్రజల జాబితాను చూపిస్తుంది. విశ్వాసులైన ప్రజలు విశ్వాసమంటే ఏమిటో వారి క్రియల ద్వారా చూపిస్తూ వివరించారు.

**హెబ్రి 11:1-9 చదువుడి. విశ్వాసులైన వారు వారిని విశ్వాసమును మాదిరిగా చూపించుటకేమి చేసారు? అదృశ్యమైన వాటి విషయాల యెడల వారికున్న నిరీక్షణను వారి క్రియలు ఏవిధముగా బలపర్చాయి?**

ఈ అధ్యాయములో అబ్రహాము యొక్క వ్యక్తిత్వమునుగూర్చి బహుశః చాలా ప్రాముఖ్యమైనదిగా వ్రాయబడి యుండవచ్చును. అబ్రహాము విశ్వాసముతో చేసిన ఆఖరి చర్య నిజమైన విశ్వాసమునకు ఉదాహరణగా ఉండవచ్చును.

అబ్రహాము తన కుమారుడైన ఇస్సాకును బలిగా అర్పించమని దేవుడిచ్చిన ఆదేశమును దేవుడే తన పక్షమున మరల నిరాకరించినట్లు హెబ్రీ పత్రిక వివరించుచున్నది. (హెబ్రి 11:17,18). అబ్రహామునకు ఇస్సాకు ఒక్కడే కుమారుడు కాదు. అబ్రహాముకు జ్యేష్టకుమారునిగా ఇష్మాయేలు జన్మించాడు. అయితే శారాయి యొక్క మనవిని అబ్రహాము అంగీకరించి ఇష్మాయేలును అతని తల్లిని తన యింటి నుండి పంపించివేసి ఇస్సాకు ద్వారా తన సంతతిని పిలుచుకోమని దేవుడు అబ్రహాముతో చెప్పియున్నాడు (ఆది కా 21:12, 13). అయితే ఆ తరువాత అధ్యాయములో ఇస్సాకును దహనబలిగా అర్పించమని దేవుడు అబ్రహామును అడగడము దానికి అబ్రహాము అంగీకరించుట చూస్తున్నాము. ఆదికాండము 22లో దేవుడిచ్చిన ఆదేశములను ఆదికాండము 12-21లో వ్రాయబడిన వాగ్దానములకు విరుద్దముగా ఉన్నట్లుకన్పిస్తుంది.

"అబ్రహాము ఇస్సాకును బలియర్పణగా అర్పించినను దేవుడు ఇస్సాకును తిరిగి ప్రాణముతో లేపుననే నమ్మకముతో బలి ఇవ్వడానికి అంగీకరించి తనముందున్న చిక్కుముడిని ఆశ్చర్యకరముగా అబ్రహాము విడదీసాడు. అప్పటికి ఏ ఒక్కరు పునరుత్థానుడు కాలేదు. అందువలన ఆ ఆలోచన అబ్రహాముకు కలుగుట కొంత ఆశ్చర్యాన్ని కలిగించేదిగా ఉన్నది. దేవునితో అబ్రహాముకు ఉన్నటువంటి పూర్వ అనుభవము అతడు ఆ నిర్ణయానికి రావడానికి సహాయపడింది. "మృతతుల్యుడైన" ఆ యొకని నుండి దేవుని శక్తి వలన ఇస్సాకు జన్మించెను (హెబ్రి 11:12). అబ్రహాము "మృతతుల్యుడైన" వానిగా ఉన్నను శారాయి "వయసు గతించినదైనను" అతడు అనేక జనములకు తండ్రి అగునని దేవుడు చెప్పిన విషయాన్ని నమ్మెను. గనుక అతడు గొప్ప విశ్వాసముతో నిరీక్షించెను అని పౌలు వివరిస్తున్నాడు. దేవుడు ఆ మృతులను సజీవులనుగా చేయువాడును, లేనివాటిని ఉన్నట్టుగానే పిలుచువానిని" (రోమా 4:17-20) అబ్రహాము నమ్మెను. దేవుడు ఒక విధముగా మృతులైన వారిలో నుండే ఇస్సాకుకు జీవమునిచ్చి యున్నాడు గనుక ఒకవేళ ఇస్సాకును బలిగా అర్పించినను, దేవుడు మరొకసారి ఇస్సాకుకు జీవమును అనుగ్రహించగలడని నమ్మెను. గత కాలములో అబ్రహామును దేవుడు ఏవిధముగా నడిపించాడో చూసాడు కాబట్టి భవిష్యత్తులో కూడా ఆవిధముగానే నడిపిస్తాడని అతనికి ప్రగాఢ విశ్వాసమైయున్నది.

**ఇప్పుడు మన విశ్వాసమును మరియు ఆయన యందు నమ్మకమును కొనసాగించుటకు మన జీవితములలో గత కాలమందు దేవుడు ఏవిధముగా నడిపించాడో అనే విషయాన్ని ధ్యానించుట ఎందువలన అతి ప్రధానమైన విషయముగా పరిగణించాలి?**

మంగళవారం మార్చి 8

## మోషే అదృశ్యమైన వాటియందు నమ్మకముంచెను

**హెబ్రీ 11:20-28 చదువుడి. విశ్వాసులైన ఈ మానవులు ఏమి చేసారు? వారు చేసిన క్రియలు అదృశ్యమైన వాటి యెడల ఎట్టి సంబంధం కలిగియున్నవి?**

విశ్వాసులకు సంబంధించిన ఈ అధ్యాయములో మోషే రెండవ పెద్ద ఉదాహరణగా పేర్కొనబడెను. రాజును ఉల్లంఘించి మోషే చేసిన రెండు చర్యలతో పరిచయము చేయబడి తరువాత ముగించడం జరిగియున్నది. అతడు జన్మించినపుడు అతని తల్లిదండ్రులు అప్పటిలో అమలులో ఉన్న రాజుకు భయపడకుండా అతడిని దాచి పెట్టారు (హెబ్రి 11:23). మరియు మోషే 'రాజు యొక్క కోపమునకు భయపడక, ఐగుప్తును విడిచి పెట్టి వెళ్ళిపోయెను' (హెబ్రి 11:27). మోషే ఫరో యొక్క కుమారుడని అనిపించుకొనుటకు ఒప్పుకొనలేదు. ఇది మోషే తీసుకున్న నిర్ణయాలలో ఎక్కువ ప్రముఖమైనదిగా పరిగణింపబడెను (హెబ్రీ 11:24). ఫరో కుమార్తె యొక్క పెంపుడు కుమారునిగా ఫరో తరువాత అతడే ఫరోగా నియమింపబడుటకు వరుస క్రమములో ఉన్నవాడు మోషే. ఆ విధముగా అతిశక్తివంతమైన దేశమునకు రాజుగా నియమింపబడే అవకాశమును తన సమ్మతితో విడిచి పెట్టుటకు సిద్దపడి, క్రొత్తగా విమోచింపబడిన బానిసలకు, శరణార్ధులకు నాయకుడుగా ఉండుటకు ఎంచుకున్నాడు.

**హెబ్రి 11:24-27ను హెబ్రి 10:32-35తో పోల్చి చూడుడి. మోషే యొక్క అనుభవమునకును ప్రాథమికముగా ప్రభువును అంగీకరించిన హెబ్రీయుల అనుభవమునకును మధ్యనున్న సారూప్యములు ఏమిటి?**

ఐగుప్తు రాజు చేసిన వాగ్దానములను మించి చూడగలుగుటలో మోషే యొక్క గొప్పతనము కనిపించుచున్నది. ఐగుప్తు రాజు యిచ్చిన వాగ్దానములకు బదులు దేవుడు చేసిన అదృశ్యమైన వాగ్దానములవైపు చూచుటకు మోషే ఎంచుకున్నాడు. మోషే దృష్టిని ఐగుప్తు సంపద లేక ధన ధాన్యాల మీద పెట్టలేదు గాని తన దృష్టిని "బహుమానము" మీద నిలిపెను. ఈ బహుమానము హెబ్రి 10:35లో వివరించబడినట్లు దేవుని నమ్మినవారందరికి ఆయన వాగ్దానము చేసిన బహుమానమై యున్నది.

పౌలు తన మొదటి విశ్వాసులతో మోషే యొక్క తీర్మానమును గూర్చి మాట్లాడినపుడు ఆ విషయాలు ఎంతో శక్తివంతముగా వారి హృదయాలకు చేరి వుంటాయి.

క్రీస్తునందు వారికున్న విశ్వాసమును బట్టి ఎన్నో అవమానములు, బాధలు వారు సహించారు. ఎన్నో వేధింపులకు గురి కాబడ్డారు. ధనధాన్యాలను పోగొట్టుకొనియున్నారు. (హెబ్రీ 10:32-34) కొందరు ఖైదులో బంధింపబడినారు (హెబ్రి 13:3) మోషేతో పోల్చి చూచినపుడు మోషే కూడా ఐగుప్తులో భోగ భాగ్యములను అనుభవించుటకు బదులు, దేవుని ప్రజలతో కలిసి శ్రమలనుభవించుట మేలని తలంచియున్నాడు. మోషేకు ఐగుప్తు వాగ్దానము చేసిన దానికన్నా క్రీస్తు అనుగ్రహించు బహుమానము గొప్పదని భావించెను.

**నీ విశ్వాసమును బట్టి నీవు ఎదుర్కొనిన కొన్ని బాధలు ఏమిటి? దాని నిమిత్తము నీవు వేటిని వదులుకొనవలసి వచ్చెను? నీవు పొందే బహుమానమును నీవిపుడు చూడకపోయినా ఎందువలన అది చాలా విలువైనది?**

బుధవారం మార్చి 9

## విశ్వాసము ద్వారా రాహాబు మరియు ఇతరులు

**హెబ్రి 11:31 మరియు యెహోషువ 2:9-11 చదువుడి. రాహాబు ఒక విగ్రహారాధీకులైన వేశ్యయై యుండగా బైబిలు సంబంధమైన కొందరు పవిత్ర వ్యక్తుల జాబితాలో ఆమె ఎందుకు చేర్చబడినది?**

హెబ్రీ 11లో ఊహించనిరీతిలో రాహాబు యొక్క పేరును వ్రాయడం జరిగింది. ఆ అధ్యాయములో పేర్కొనబడిన ఇద్దరు స్త్రీల పేర్లలో ఈమె పేరు ఒకటి. ఆ జాబితాలో ఆమె పేరు పదియవది. మొదట ఇశ్రాయేలు యొక్క పితరులు ఉన్నారు. వారిలో ప్రతివారు నీతిమంతులుగా పరిగణింపబడిరి. ఈ స్త్రీ విషయములో ఆమె ఒక అన్యురాలు మరియు వేశ్యయైయున్నది.

ఎక్కువ ఆశ్చర్యాన్ని కలిగించేవిషయమేమిటంటే ఒక అంశమును ఆధారము చేసుకొని వ్రాయబడిన సందర్భములో ఆమె ఒక కేంద్ర స్థానములో నిలబడుట మరియు ఆ అధ్యాయమునకు ఆమె యొక్క చరిత్ర ఒక ఔన్నత్యమును తీసుకొని వచ్చింది. ప్రత్యేకమైన రీతిలో ఆ పేర్లు జాబితా సిద్ధపర్చబడినది. ప్రతి పేరును వ్రాయుటకు ముందు “విశ్వాసము ద్వారా” అనే పదజాలము వాడబడినది. అనగా విశ్వాసము ద్వారా ఫలానా ఫలానా వ్యక్తి ఆయా విధాలుగా ప్రవర్తించెను లేక విశ్వాసమును బట్టి ఫలానా వ్యక్తులకు ఆయా విధాలుగా సంభవించెను అని ఒక ప్రాథమిక నమూనాను అనుసరించి హెబ్రీ పత్రికలో వ్రాయబడినది. ఈవిధముగా ఒకే విషయాన్ని మరల మరల చెప్పుట వలన ఆ విషయాలను చదివే వారికి ఆసక్తి అధికమై చివరకు ఏమి

జరిగియుంటుందని తెలుసుకొనే ప్రయత్నము చేయుదురు. ఉదా:- "విశ్వాసము ద్వారా యెహోషువా ప్రజలను వాగ్దాన భూమిలోనికి నడిపించెను".

అయితే ఈ వాక్యములో వివరించబడిన విషయము ఆ పద్ధతిని అనుసరించినట్లు లేదు. ఇక్కడ యెహోషువా పేరును దాటుకొని ఆ స్థానములో వేశ్య పేరు వచ్చినది. రాహాబు పేరును ఉదహరించిన తరువాత ఒకే విషయాన్ని మరల మరలా చెప్పుటనే పద్ధతిని హఠాత్తుగా మాని "ఇక ఏమి చెప్పుదువు?" (హెబ్రీ 11:32) అని పౌలు చెప్పి తరువాత త్వరత్వరగా కొన్ని పేర్లను మరియు సంఘటనలను ఎక్కువ వివరణ లేకుండా పేర్కొనియున్నాడు.

రాహాబు యొక్క విశ్వాసమును ఆలోచించినపుడు ఆమె ఏమియు చూడలేదు. విన్నది. నమ్మినది మరియు విధేయత చూపినది. ఆమె ఐగుప్తులో వచ్చిన తెగుళ్ళను చూడలేదు. లేక ఇశ్రాయేలీయులు ఏవిధముగా విమోచింపబడినారో లేక బండనుండి ఏవిధముగా నీరు ప్రవహించెనో లేక పరలోకము నుండి దిగివచ్చిన ఆహారమును, ఇవేమియు చూడలేదు. అయినప్పటికి నమ్మినది. హెబ్రీయులకు ఆమె ఒక మంచి ఉదాహరణగా నిలిచినది. యేసు బోధించుచుండగా చూడలేదు. అద్భుత కార్యమును చూడలేదు. అట్లే మనము కూడా ఇవేమియు చూడలేదు.

"రాహాబు ఒక వేశ్యగా యెరికో యొక్క గోడ మీద జీవించేది. ఆమె ఇశ్రాయేలీయులకు చెందిన ఇద్దరు వేగులవారిని దాచి పెట్టి ఆ పట్టణము నుండి తప్పించి పంపింది. వారి యెడల ఆమె చూపిన దయకు మరియు దేవునియందు ప్రకటించిన నమ్మకమును బట్టి వారు యెరికో పట్టణముపై దాడి చేసినపుడు ఆమెయు, ఆమె కుటుంబము విడిచి పెట్టబడుదురు అని ఆ వేగులవారు వాగ్దానము చేసిరి" -ఎలెన్ జి వైట్, దేవుని యొక్క కుమార్తెలు అనే పుస్తకములో రాహాబును గూర్చిన ఉపోద్ఘాతము పుట 35.

పౌలు తన రచనను కొనసాగిస్తూ (హెబ్రీ 11:35-38) వారు ఎదుర్కొనిన కష్టముల జాబితాను చూపించాడు. "విడుదల పొందనొల్లక" హెబ్రి 11:35 అదే పదజాలము, వారు ఆ పరిస్థితులనుండి తప్పించుకొనే అవకాశము ఉన్నట్లు చూపిస్తున్నది. అయినప్పటికి వారి యొక్క దృష్టి దేవుని యొద్ద నుండి వచ్చే బహుమానముపై ఉండెను. గనుక వారు ఆ పరిస్థితులను సహించినట్లు వాక్యము సెలవిచ్చుచున్నది.

**మనము (ఆరు దినముల సృష్టి, ఇశ్రాయేలీయుల నిర్గమము, క్రీస్తు యొక్క సిలువ ఇటువంటి వాటిని చూడకపోయినను, అవి సంభవించినవని మనము నమ్మడానికి ఉన్న మంచి కారణములు ఏమిటి?**

గురువారం మార్చి 10

## మన విశ్వాసమునకు కర్తయు దానిని పరిపూర్ణ స్థితికి తెచ్చువాడు ఆయనే యేసు

హెబ్రీ **12:1-3** చదువుడి. మనలను ఏమి చేయమని ఈ వాక్యములు చెప్పుచున్నవి?

విశ్వాసమును గూర్చిన చర్చ హెబ్రీ 12లో యేసును గూర్చి వివరించుట ద్వారా క్రమముగా అది పరాకాష్టకు చేరినది. "రాబోవుచున్నవాడు యేసు" అని పౌలు ఈ పత్రికను వ్రాయడం ఆరంభించి "ఆయన ఆలస్యము చేయడు" (హెబ్రి 10:37) అని వివరిస్తూ ఆయన మన విశ్వాసమును పరిపూర్ణస్థితికి తెచ్చువాడు లేక దానిని మనలో కొనసాగించుడని పౌలు ముగించుచున్నాడు. యేసు మన విశ్వాసమునకు కర్తయు మరియు దానిని పరిపూర్ణముగా కొనసాగించువాడనే అర్ధమును కలుగజేయును. విశ్వాస జీవితము ఏవిధముగా ఉంటుందో ఒక మాదిరిగా ఆయన జీవితము ద్వారా చూపాడు. విశ్వాసమును ఎంతవరకు చూపించగలమో అనే విషయాన్ని యేసుతో అది నిరూపించబడినది. "అగ్రగామి" అనే మూడు భావాలలో కనిపిస్తున్నాడు.

మొదటగా పరుగు పందెమును సంపూర్ణముగా పూర్తి చేసిన వాడని అర్ధమును ఇస్తుంది. దీనికన్నా ముందున్న అధ్యాయములలో ఇతర విశ్వాసులను గూర్చి చర్చించినపుడు, వారి యొక్క గురిని ఇంకా చేరుకోలేదు. (హెబ్రీ 11:39, 40) (వాగ్దాన ఫలమును ఇంకా పొందలేదు) అని అర్ధమగుచున్నది. అయితే యేసు పరలోకములో ఉన్న విశ్రాంతిలోనికి ప్రవేశించి ఆయన తండ్రి యొక్క కుడి పార్శ్వమున కూర్చుండి యున్నాడు. మనము మనకన్న ముందున్న వారు ఇతరులు అందరూ కలిసి పరలోకములో యేసుతో పరిపాలన చేయడము (ప్రకటనలు 20:4). లేక రాజ్యము చేయుదుము.

రెండవదిగా యేసు యొక్క పరిపూర్ణమైన జీవితమును బట్టి ఇతరులమైన మన మందరము ఆ పరుగు పందెములో పాల్గొనుటకు అవకాశము దొరికెను (హెబ్రి 10:5-14). ఒకవేళ యేసు వచ్చియుండని యెడల ప్రతి వారి యొక్క పరుగు పందెము నిష్ప్రయోజనకరముగా ఉండెడిది.

చివరిగా లేక మూడవదిగా మనము విశ్వాసము కలిగి యుండుటకు యేసు మాత్రమే కారణమైయున్నాడు. ఆయన దేవునితో ఒకడుగా మన యెడల దేవునికున్న విశ్వాస్యతను తెలియజేసాడు. మనలను రక్షించే విషయములో దేవుడు ఎన్నడూ తన ప్రయత్నము విడువలేదు. అందువలననే మనము కూడా చివరి వరకు విశ్వాసమును విడిచి పెట్టకుండా నిలిచియున్న యెడల బహుమానమును అందుకోగలము మనము అవిశ్వాసులుగా ఉన్నప్పటికి యేసు మాత్రము ఓపికతో పరుగెత్తి విశ్వాసిగా నిలిచియున్నాడు

(2తిమోతి 2:13) ఆయన చూపించిన విశ్వాస్యతకు జవాబుగా మన విశ్వాసము ఉండాలి.

విశ్వాసమునకు పరిపూర్ణతను తెచ్చువాడు యేసు. అందువలననే పరుగుపందెమును అందరికి ఒక మాదిరిగా విశ్వాసముతో ముగించెను. ఆయన ఏవిధముగా పరుగెత్త గలిగాడు? మన కొరకు తన్నుతాను రిక్తునిగా చేసుకొని ప్రతి భారమును (స్వంత పనులను) ప్రక్కన బెట్టి పరుగుపందెములో పాల్గొన్నాడు. (ఫిలిప్పి 2:5–8)న ఆయన ఎన్నడూ పాపము చేయలేదు. యేసు తన ముందుంచబడిన ఆనందము కొరకై (బహుమానము కొరకై) తన కృప ద్వారా మానవులు విమోచింపబడునట్లు తన పరుగును తుద ముట్టించెను. ఆయన సుళువుగా చిక్కుల బెట్టు పాపమును విడిచి పెట్టి సిలువ అవమానమును సహించెను (హెబ్రీ 12:2,3).

ఇప్పుడు పరుగెత్త వలసిన వంతు మనది. మన సొంతశక్తితో యేసు సాధించిన విజయమును మనము సాధించలేకపోయినను మనముందు ఆయన యొక్క పరిపూర్ణమైన మాదిరి ఉంచబడినది. మనము విశ్వాసముతో ఆయనపై మన దృష్టిని పెట్టి ముందుకు సాగిపోయినప్పుడు ఆయన వాగ్దానము చేసిన బహుమానమును పొందగలము.

**శుక్రవారం** **మార్చి 11**

## అదనపు అధ్యయనము

"విశ్వాసము ద్వారా నీవు క్రీస్తుకు చెందినవాడవు మరియు విశ్వాసము ద్వారా నీవు ఆయనలో ఎదగవలసియున్నావు. నీవు నీ సమస్తమును అనగా నీ హృదయమును, నీ చిత్తమును నీ పరిచర్యను, నిన్ను నీవుగా ఆయనకు సమర్పించుకొనవలసియున్నది. ఆయన నియమములన్నింటికి నీ విధేయత చూపించాలి. నీవు సమస్తమును అంగీకరించాలి. సకల ఆశీర్వాదములకు కారణ భూతుడైన క్రీస్తు నీ హృదయములో నివాసముండాలి. ఆయన నీకు బలమును, నీతియు, శాశ్వత కాలము నీకు సహాయకుడైయున్నాడు. విధేయత చూపుటకు ఆయన నీకు శక్తిని అనుగ్రహిస్తాడు"–ఎలెన్ జివైట్, క్రీస్తు యొద్దకు మెట్లు పుట 70.

మన విశ్వాసము ఆధారపడుటకు అవసరమైన సాక్ష్యము లేని యెడల దేవుడు మనలను నమ్మమని చెప్పడు. మనము గ్రహించుటకు వీలుగా ఆయన యొక్క ఉనికి, స్వభావము, ఆయన వాక్యమునకున్న ఖచ్చితత్వము ఇవన్నియు కూడా మనకు సాక్ష్యార్థమై స్థాపించబడియున్నవి. ఆయన యందు మనము విశ్వాసము కలిగి యుండుటకు ఈ సాక్ష్యము మనకు సరిపోతుంది. అయితే దేవుడు ఎన్నడూ అనుమానము కలిగే అవకాశమును తీసివేయలేదు. మన విశ్వాసము నిరూపించబడుట మీద ఆధారపడకూడదు

గాని, రుజువు మీద ఆధారపడవలసియున్నది. అనుమానించాలనుకునే వారికి అవకాశములుంటాయి. అయితే నిజముగా సత్యమును తెలుసుకొనగోరిన వారికి వారి విశ్వాసమును దాని మీద ఆధారపడేటట్లు చేసుకొనే వారికి అవసరమైనంత నిదర్శనము లభిస్తుంది.

"పరిమితులు గలిగిన మనస్సులు అనంతమైన వాని యొక్క స్వభావమును లేక వాని క్రియలను సంపూర్ణముగా గ్రహించడం అసాధ్యము. ఆసక్తి కలిగిన ఉన్నత విద్య నభ్యసించిన మనస్సుకు పరిశుద్ధుడు ఎప్పుడు మర్మములో కప్పబడి ఉంటాడు. నీవు వెదకిన యెడల దేవునిని కనుగొనలేవా? పరిపూర్ణుడైన శక్తిమంతుని నీవు కనుగొనలేవా? నీవు చేయలేనిది ఆకాశమంత ఎత్తైనది. నరకముకన్నా లోతైనది. నీవు ఏమి తెలుసుకొనగలవు?" యోబు 11:7,8 – ఎలెన్ జి వైట్, క్రీస్తు యొద్దకు మెట్లు , పుట 105.

**చర్చించుకొనుటకు ప్రశ్నలు :**

1. లాటిన్ భాషలో మొదటి తరము క్రైస్తవ మేధావి ఈ విధముగా వ్రాసాడు. "క్రిడో అట్ఇంటెలిజమ్" దానిని ఈ విధముగా తర్జుమా చేయబడెను. "నేను గ్రహించకలిగిన క్రమమునందు నేను నమ్మెదును. దానినే హెబ్రీ 11:3లో విశ్వాసము చేత గ్రహించుచున్నాము" అని వ్రాయబడెను. విశ్వాసముకును మరియు గ్రహించుటకును మధ్య ఉన్న సంబంధము ఏమిటి? గ్రహించుటకు ముందు విశ్వాసము ఎందుకు వెలుగులోనికి వస్తుంది?
2. గ్రీకు పదము "పిస్టస్" అనగా విశ్వాసము మరియు "విశ్వాస్యత" ఈ రెండు భావములు ఆ సత్యములో ఉన్నవి. విశ్వాసము ద్వారా జీవించుట అనే విషయములో ఆ రెండు భావాలు ఎందువలన ప్రాముఖ్యమైనవి?
3. విశ్వాసము దేవుని బహుమానమని (రోమా 12:3) మనందరము అర్థము చేసుకుంటాము. మనము నిర్వహించవలసిన పాత్ర ఏమిటి?

❖❖❖